e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్టేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.



Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673



PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 28-02-2026 సంపుటి : 1 సంచిక :252 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-


పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు వస్తేనే

# దేశాభివృద్ధి



● ప్రభుత్వంతో విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే అభివృద్ధి ● చేపట్టిన సంస్కరణలు ఇప్పుడిప్పుడే ఫలితాలిస్తున్నాయి ● గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసాం ● వెబినార్‌లో ప్రధాని నరేంద్ర మోడీ

దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు.

రాజ్యసభ కోసం

# పోటా పోటీ



● అభిషేక్ సింగ్ సంఘ్వీకి తిరిగి ఇచ్చే అవకాశం ● తెరపైకి వచ్చిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు ● జట్టి కుసుమ కుమార్, విహెచ్‌లకు అవకాశం ఇవ్వాలంటున్న జగ్గారెడ్డి ● సీపీఐ, బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేలతో కలిపి 77కు పెరగనున్న బలం ● అదనంగా ఎంఐఎం అండ కూడా లభించడంతో విజయం నల్లేరు మీద నడకే ● బీఆర్ఎస్‌కు నికరంగా ఉన్నది 27 మందే కావటంతో పోటీలో లేనట్టే

# ఆప్ నేతలపై తప్పుడు కేసులు పెట్టారు




● ఢిల్లీ మద్యం పాలసీ కేసును కొట్టివేసిన సీబీఐ ఎవిన్యూ కోర్టు ● కేసు నుంచి కేజ్రీవాల్,సిసోడియాలను డిశ్చార్జ్ చేసిన ధర్మాసనం ● సీబీఐ విచారణ తీరును కోర్టు తప్పుపట్టింది ● తీర్పు వినగానే కన్నీళ్ల పర్యంతమైన మాజీ సీఎం ● ఢిల్లీలో ఇప్పుడు ఎన్నికలు పెడితే గెలుపు మాదే ● బీజేపీకి 10 సీట్లు దాటితే రాజకీయాలు వదిలేస్తా ● ప్రధాని మోడీకి కేజ్రీవాల్ సవాల్ ● కోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చిందని కీలక వ్యాఖ్యలు

ఉగాదికి ముందే 3 లక్షల

# ఇళ్ల గృహ ప్రవేశాలు

● 2029లోగా అందరికీ ఇంటిస్థలాలు, ఇళ్లు ఇస్తాం ● వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట ● రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ ● వ్యవసాయంలో జాతీయ జీడీపీలో 10 శాతం వాటా మన రాష్ట్రానిదే ● గృహ నిర్మాణం, వ్యవసాయరంగంపై శాసనసభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలోని ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయబోతున్నామని చెప్పారు. గృహ నిర్మాణం పై శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 2026 చివరికల్లా 10 లక్షల 60 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలు జరగాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. గృహ నిర్మాణంలో వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.



## రింకు సింగ్ రిటర్న్. శనివారం జట్టుతో కలుస్తాడు: బీసీసీఐ



టీమ్ఇండియా క్రికెటర్ రింకు సింగ్ తండ్రి ఖాన్‌చంద్ సింగ్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. అనారోగ్యంతో ఇవాళ ఉదయం ప్రాణాలు విడిచారు. దీంతో వెంటనే స్వగ్రామానికి వెళ్లిన రింకు సింగ్ తన తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. అయితే, శనివారమే టీమ్ఇండియా శిబిరానికి రింకు సింగ్ వస్తాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. మార్చి 1న వెస్టిండీస్‌తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా భారత్ తన చివరి సూపర్-8 మ్యాచ్‌లో తలపడనుంది. ఇందులో విజయం సాధించే జట్టు సెమీస్‌కు వెళ్తుంది. అప్పుడే విషమంగా ఉన్నా.. ఇటీవలే ఖాన్‌చంద్ ఆరోగ్యం విషమించడంతో నొయిడాలోని ఓ ఆసుపత్రిలో చేరారు. దీంతో జింబాబ్వేతో మ్యాచ్‌కు ముందు కూడా రింకుసింగ్ జట్టును వీడాడు. తర్వాత మళ్లీ అతడు టీమ్‌తో కలిశాడు. తుది జట్టులో అతడికి చోటు కల్పించలేదు.

యూనివర్సిటీల్లో

## మ్యాన్‌పవర్ ఆడిట్

● 30 రోజుల్లో అక్రమ నియామకాలపై వేటు ● గత ప్రభుత్వంలో వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేసింది ● ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ ● ఏయూను తిరిగి టాప్-10 ర్యాంకుల్లోకి తీసుకురావడమే లక్ష్యం ● రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర యూనివర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు.



జీఐ ఆన్ వీల్స్ బస్సులపై

## జీఐ వారసత్వ ప్రదర్శన

● టీజీఎస్ ఆర్టీసీ శ్రీకారం ● బస్ ప్యానెల్‌పై తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం ● కదిలే గ్యాలరీలుగా ప్రజా రవాణా ● జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్ టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి



దేశంలోనే తొలిసారిగా జీఐ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్ లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు.

మహిళా శిశు సంక్షేమంలో

## ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● పోషకాహార లోపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు ● రాష్ట్రవ్యాప్తంగా విస్తరణకు సన్నాహాలు ● త్వరలో బ్రేక్‌ఫాస్ట్ స్కీం ● సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క



మధుర్‌నగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖపై జిల్లా డీడబ్ల్యూఓలతో మంత్రి సీతక్క సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.

రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా

## 'నంది నాటకోత్సవాలు'

● క్రియేటివ్ ఎకానమీ ద్వారా ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలి ● రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు కసరత్తు ● ఎఫ్.డీ.సీపై సమీక్షా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ ని ప్రోత్సహించేలా పర్యాటక, చలనచిత్ర అభివృద్ధి సంస్థ, డిజిటల్ కార్పొరేషన్లు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు.

# న్యాయం చేయండి

● నాగర్ కర్నూల్ కుమ్మెర బాధితులు డీజీపీకి విజ్ఞప్తి ● బాధితుల పక్షాన ఆర్ కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్య, కవిత, విశారదన్ చర్చలు



నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామం బాధితులు డిజిపి శశిధర్ రెడ్డిని కలిసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా అగ్రకులాల దాడులలో రెండు నెలల పసిపాప మృతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్న నేపథ్యంలో, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డి జి పి శశిధర్ రెడ్డిని డిమాండ్ చేశారు.

## నారాయణ పాఠశాలలో మెరిసిన చిన్నారులు

## ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్





శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, ఫిబ్రవరి 27: రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తి పట్టణంలోని నారాయణ పాఠశాలలో క్లాస్ 1, 2 తరగతుల విద్యార్థుల కోసం "స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, వేదికపై మాట్లాడే నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రజెంటేషన్ నైపుణ్యాలు పెంపొందించేందుకు ఇటువంటి కాన్ఫరెన్స్‌లు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పెద్ద వేదికలపై ధైర్యంగా మాట్లాడే నాయకులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కాన్ఫరెన్స్‌లో క్లాస్ 1, 2 విద్యార్థులు వివిధ అంశాలపై ఇంగ్లీష్ మరియు తెలుగు భాషల్లో ప్రసంగాలు చేశారు. కొంతమంది విద్యార్థులు సైన్స్, పర్యావరణ పరిరక్షణ, నైతిక విలువలు వంటి అంశాలపై ఆకట్టుకునే విధంగా ప్రజెంటేషన్లు ఇవ్వగా, మరికొందరు దేశభక్తి గేయాలు, సూక్తులు చెప్పి ప్రేక్షకులను మెప్పించారు. చిన్నారుల స్పష్టమైన ఉచ్చారణ, వేదికపై ధైర్యంగా మాట్లాడిన తీరు తల్లిదండ్రులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులతో పాటుగా ఏజీఎం శ్రీనివాసులు, ప్రిన్సిపల్ ఈశ్వరయ్య, వైస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఆర్.ఐ కిరణ్, కోఆర్డినేటర్ గాయత్రి పాల్గొన్నారు

# జిల్లా అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి

**- జిల్లాలో ప్రాథమిక రంగంలో పరిశ్రమలు నెలకొల్పేలా ఔత్సాహికులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలి.**

**- జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశంలో అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష.**





గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

జిల్లా కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమలు ప్రగతిని, పెండింగ్ లో ఉన్నవి, భవిషత్తు కార్యాచరణను మండలాలు, గత సమావేశంలో జరిగిన అంశాలు వాటిపై తీసుకున్న చర్యలుపై మండలాలు, శాఖలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పీఎం ఎఫ్ఎంఈ పథకం కింద 168 లక్ష్యానికి గాను 176 ధరఖాస్తులు రాగా ఇందులో 67 గ్రౌండింగు చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన వారికి కూడా బ్యాంకు రుణాలు మంజూరు చేసి గ్రౌండింగు చేయించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఒ వాణిజ్య, ఫుడ్ ప్రాసెసింగు పర్యాటక రంగానికి సంబంధించి టూరిజం పరిశ్రమలకు గాను రూ 679 కోట్లతో వివిధ పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందని, దీనివలన 1561 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. జిల్లాలో పీఎంఈజీపి పథకం పురోగతిలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 368 ధరఖాస్తులకు 227 యూనిట్స్ కు రూ 1136 లక్షలు రూపాయలు బ్యాంకు రుణసౌకర్యం అందించడం జరిగింది తెలిపారు. ఇందులో రూ 749.57 లక్షలు రూపాయలతో 161 యూనిట్లు గ్రౌండింగు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సూక్ష్మ, చిన్న తరహా, మధ్యతరహా వివిధ వర్గాలకు సంబంధించి ఔత్సాహికులకు ప్రోత్సహించే దిశగా 9 యూనిట్లకు గాను రూ 51.57 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం ఆర్.వెంకట రావు, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, ఏపి ఫెడరేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ పరిశ్రమలు వైస్ ప్రెసిడెంటు వంకాయల రామకృష్ణ, జిల్లా విద్యుత్తు శాఖ యస్ ఇ పి.సల్మాన్ రాజు, జిల్లా గ్రౌండు డిడి పైలా కోదండరామ్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, ఏపి ఐఐసి జోనల్ మేనేజరు కె.బాబ్జీ, డిఆర్డిఏ పిడి టి.వి. విజయలక్ష్మి, జిల్లా పంచాయతీశాఖ అధికారి కె.అనురాధ, జిల్లా స్కిల్ దెవలప్మెంటు అధికారి యన్. జితేంద్రబాబు, యల్డియం డి.నీలాద్రి, మత్స్య శాఖ ఇంచార్చి డిడి బి.రాజ్ కుమార్, సంబంధిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నూకాలమ్మ దేవస్థానంలో విశేష పూజలు

**- మార్చి 2వ తేదీన 85వ చండీ హోమం**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీనూకాలమ్మ అమ్మ వారు శుక్రవారం సందర్భంగా విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మ వారి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకాలు,మూలవిరాట్ కు ఏకాదశ హారతి పూజలు వేద దర్బారు సేవ చతుర్వేద స్వస్తి నీరాజన మహా మంత్ర పుష్పాలతో సాయం సంధ్యా హారతి పూజలు ప్రధాన అర్చకులు కాళ్ళకూరి శంకర మహేష్ శర్మ బృందం నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వరరావులతో కూడిన ఆలయ కమిటీ ఆధ్యర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. మార్చి 2వ తేదీన సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుండి లోక కళ్యాణార్థం 85వ చండీ హోమం నిర్వహించడం జరుగుతుందని పాల్గొనదలచిన భక్తులు ఆలయ కార్యాలయం నందు పేర్లు నమోదు చేసుకోవాలని డాక్టర్ రాజాన తెలిపారు. చిట్లూరి సుబ్బారావు నేతృత్వంలో శ్రీ నూకాంబిక ప్రసాద వితరణ భక్త బృందం సభ్యులు పులిహోర ప్రసాద వితరణ చేశారు. అమ్మ వారి వెండి చీర తయారీ పూర్తికి వెండి రూపంలో ధన రూపంలోనూ,పాత వెండి వస్తువులు సమర్పించి వెండి చీర తయారీలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొమ్మినేని వెంకటరమణ, చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు పోలుపర్తి రాము, గాలి నూకరాజు,రొంగల సత్యనారాయణ, చింతకాయల అచ్చిరాజు, బూరి కృష్ణ తదితర పట్టణ ప్రముఖులు, మహిళా కమిటీ సభ్యులు, బాల దుర్గా లలిత పారాయణ మండలి సభ్యులు,సేవా బృందాల సభ్యులు మరియు గ్రామ భక్త మహా జనులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని తెలియజేశారు.

## ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

వంద పడకల ఆసుపత్రి ని శుక్రవారం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి మొత్తం కలియతిరుగుతూ శుభ్రతను పరిశీలించారు. ఆస్పత్రి కావలసిన సౌకర్యాలు, డాక్టర్ల గురించి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లను, ఆసుపత్రి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

నాలుగు మండలాలకి ముఖ్యమైన ఏరియా ఆసుపత్రి విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించద్దని ఆసుపత్రికి కావలసిన వివిధ సేవల గురించి నేను ప్రభుత్వంతో మాట్లాడతానని ఎంపీ తెలిపారు. రోగులకు అడిగి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ బేబీ కమల, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు కంచర్ల గణేష్,నాయుడు శ్రీను, కూటమి నాయకులు కొండ్రెడ్డి కిషోర్, దాసరి శేషు, పారేపల్లి నరేష్ , దాకారపు కృష్ణ, కోనేటి చంటి, తూటికుంట రాము,పరిమి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అచ్చెన్నాయుడికి దృష్టికి ఏపీ సీడ్స్ కార్పొరేషన్ సమస్యలు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, ఫిబ్రవరి 26 : రిపోర్టర్ : మునిరత్నం

ఏపీ సీడ్స్ కార్పొరేషన్‌కు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ టీ.యూ.సీ.సీ (ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్) రాష్ట్ర కమిటీ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అయిన కింజరపు అచ్చెన్నాయుడుని కలసి వినతి పత్రం సమర్పించింది. పూర్తిగా లోకి వెళ్లినట్లయితే విజయవాడలోని మంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో టీయూసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే.వి. నరసింహమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి దొడ్ల గౌరీ, హమాలీ నాయకులు మునెయ్య, నంద్యాల గంగాధర్ తదితరులు పాల్గొని, ఆ తదనంతరం మాట్లాడుతూ, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ప్రధాన కేంద్రం విజయవాడతో పాటు శ్రీకాళహస్తి సహా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న బ్రాంచీలు గత పది సంవత్సరాలుగా పూర్తిగా మూతపడుతున్నాయని తెలిపారు. దీంతో వేలాది మంది హమాలీ ముఠా కార్మికులు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కార్మికుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని విత్తన ప్రాసెసింగ్ యూనిట్లను వెంటనే పునఃప్రారంభించాలని, కార్పొరేషన్‌కు చెందిన అన్ని బ్రాంచీలలో పనితీరును మెరుగుపరచాలని మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్‌ను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## ఏపీ హైకోర్టు నూతన సీజేగా జస్టిస్ లీసా గిల్

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

నూతన సీజేగా జస్టిస్ లీసా గిల్‌ను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ మరో 2 నెలల్లో రిటైర్ కానున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం పంజాబ్,హరియాణా హైకోర్టులో న్యాయమూర్తిగా విధులు నిర్వర్తిస్తున్న జస్టిస్ లీసా. B.A. LL.B, LL.M పూర్తి చేసి,1990లో లాయర్‌గా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 2014లో పంజాబ్ హరియాణా జడ్జిగా నియామకం.



# సచివాలయాలకు సిబ్బందిని కేటాయించండి



**- మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సురేషకుమార్ ను కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

ఇటీవల మున్సిపల్ హోదా పొందిన చింతలపూడి నగర పంచాయతీలోని 5 సచివాలయాలకు సిబ్బందిని కేటాయించాలని చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ శుక్రవారం సచివాలయంలో ఆ శాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. ఈ ప్రాంతానికి చెందిన కొంతమంది ఇతర ప్రాంతాల్లోని మున్సిపల్ వార్డులలో పనిచేస్తున్న వారు చింతలపూడి నగర పంచాయతీకి రావడానికి ఆసక్తి చూపిస్తున్నారని వారినీ డిప్యూటేషన్ పై నియమించాలని ఎమ్మెల్యే కోరారు. అందుకు మున్సిపల్ ముఖ్యకార్యదర్శి సానుకూలంగా స్పందించారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాము

**- గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలు కేసులలో పట్టుబడితే కఠిన శిక్షలు.**
**- ఉద్యోగాలకు, పాస్పోర్టులకు అనర్హత, శాశ్వత క్రిమినల్ రికార్డు, భవిష్యత్తు అంధకారం.**
**- నేషనల్ డెడికేషన్ హెల్ప్ లైను నెంబరు 14446, ఈగల్ టోల్ ఫ్రీ నెంబరు 1972 సద్వినియోగం చేసుకోవాలి.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

జిల్లా కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందించేందుకు సమాజంలోని ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు జోలికి వెళ్ళితే భవిష్యత్తు అంధకారమవుతుందని యువతలో అవగాహన కలిగించి, యువత మాదకద్రవ్యాలు జోలికి పోకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మాదక ద్రవ్యాలుతో పట్టుబడితే కఠిన శిక్షలు తప్పవని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు కలిగి వున్నా, వినియోగం, రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. ఉద్యోగాలకు, పాస్పోర్ట్ లు జారీకి అనర్హతతో పాటు శాశ్వత క్రిమినల్ రికార్డు కలిగి ఉంటారని, భవిష్యత్తు మొత్తం అంధకారం అవుతుందన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం పై దుష్పరిణామాలపై ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కలిగించేందుకు ప్రతీ పాఠశాల, కాలేజీలలోనూ పోస్టర్ల ద్వారా మరియు క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు సేవిస్తున్నా, పెడ్లర్స్ సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా




ఉంచడం జరుగు తుందన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించడం జరుగు తుందన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయించ కుండా ఔషధ దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలన్నారు. ట్రైన్లు, రవాణా వాహనాలు ద్వారా గంజాయి, డ్రగ్స్ రవాణాని నియంత్రించేందుకు ఆపరేషన్ విజయ్ ద్వారా గట్టి నిఘా పెట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ పిల్లలు డ్రగ్స్ మత్తు పదార్థాలు అలవాటు కాకుండా గట్టిగా పెట్టాలన్నారు. మన పిల్లల ప్రవర్తన ఎలా ఉంటుందని, నడకలో, కళ్ళు ఏ విధంగా ఉన్నాయని ఎప్పటి కప్పుడు పరిశీలించుకుని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. మన పిల్లలు ఎటువంటి వారితో స్నేహాలు చేయుచున్నారని, ఒక కంట కనిపెడుతూ పరిశీలన చేయాలన్నారు. చెడు స్నేహాలు వల్ల పిల్లలు సిగరెట్టుకు అలవాటు పడతారని, తర్వాత దొంగతనాలు, మత్తు పదార్థాలకు అలవాటు పడతారని పిల్లల పట్ల తల్లిదండ్రులు ఎక్కువ దృష్టి పెట్టాలని కోరారు. నేషనల్ డెడికేషన్ హెల్ప్ లైను నెంబరు 14446, ఈగల్ టోల్ ఫ్రీ నెంబరు 1972 సంప్రదించాలని, ఫోన్ చేసిన తక్షణం టీమ్లు క్షేత్రస్థాయిలోకి అడుగుపెట్టి తక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తొలి దశలోనే జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను అతి సులువుగా తప్పించ వచ్చునని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఏఎస్పీ నక్కా సూర్యచంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జె. అమృతం, డిసిహెచ్ డా.బి. పాల్ సతీష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకట లక్ష్మమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, ఐసిడియస్ పిడి పి.శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి డా.సి.హెచ్. సూర్య చక్రవేణి, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి.శేఖరు, విభిన్న ప్రతిభా వంతుల శాఖ సహాయ సంచాలకులు బి.రామ కుమార్, జిల్లా ప్రజా రవాణాధికారి షబ్నమ్, ఈగల్ టీమ్ ఇంచార్చి బి.ఉదయ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి శుక బ్రహ్మాశ్రమ పీఠాధిపతికి ఘన సత్కారం

**- ఎస్.సి.వి నాయుడు**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, ఫిబ్రవరి 27: రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి శుక బ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానంద గిరి స్వామీజీని మాజీ శాసనసభ్యులు ఎస్.సి.వి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆశ్రమ పీఠాధిపతి ఆహ్వానం మేరకు ఆశ్రమాన్ని సందర్శించిన నాయుడు, స్వామీజీ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వచ్చే ఏప్రిల్‌లో నిర్వహించనున్న ఆశ్రమ వార్షికోత్సవాల ఏర్పాట్లు తదితర అంశాలపై పరస్పర చర్చ జరిగింది. శుక బ్రహ్మ ఆశ్రమం చేపడుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను అభినందించిన ఎస్.సి.వి నాయుడు, వాటికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో నైతిక విలువలు క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన నాయుడు, ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందించే దిశగా ఆశ్రమాలు మరింత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి వ్యక్తి సత్ప్రవర్తనతో, ధార్మిక భావనతో నడుచుకునేలా మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత పీఠాధిపతులపై ఉందని పేర్కొన్నారు. ధార్మిక ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# వైయస్సార్ హయాంలోనే ప్రాజెక్టులన్నీ పూర్తయ్యాయి

**- కాంగ్రెస్ పార్టీతోనే పోలవరం నిర్వాసితులకు న్యాయం.**
**- టిడిపి, వైసీపీ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే పూర్తి కాని పోలవరం ప్రాజెక్టు.**
**- జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు మంతెన నరసింహారావు.**
**- అధికారుల అవకతవకల వల్లే పోలవరం నిర్వాసితులకు కష్టాలు.**
**- పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ బాణాల వీరాచారి విమర్శ.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

కాంగ్రెస్ పార్టీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద 14 ప్రాజెక్టులకు శంకుస్థాపన జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు మంతెన నరసింహారావు తెలిపారు.పోలవరం మినహా 13 ప్రాజెక్ట్ లను వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న ఆరేళ్ల కాలంలోనే పూర్తి చేశారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత వచ్చిన టిడిపి, వైసీపీ ప్రభుత్వాల ముఖ్యమంత్రులైన చంద్రబాబు,జగన్ పోలవరం ప్రాజెక్టును,నిర్వాసితులను నిర్లక్ష్యం చేయడమే కాకుండా, కోట్ల రూపాయలను దోచుకున్నారని విమర్శించారు.రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ఏపీ కి ప్రత్యేక హోదా వస్తుందని,పోలవరం పూర్తవడంతో పాటు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ అందుతుందని తెలిపారు. ముంపు మండలాలలో నిర్వాసితుల సమస్యల సాధనకోసం కృషి చేస్తూనే కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఉద్దేశ్యమని ఆయన తెలిపారు.

**- జిల్లాకో కట్ ఆఫ్ డేటా -కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ బాణాల వీరాచారి ప్రశ్న.**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లో 18 ఏళ్లు నిండిన పోలవరం నిర్వాసితులలోని యువతి యువకులకు 2017 నాటికి ఆర్ అండ్ ప్యాకేజీకి కటాఫ్ డేట్ విధించారు. అందుకు విరుద్ధంగా తూర్పుగోదావరి జిల్లా లో యువతీ యువకులకు 2022 కు కటాఫ్ డేట్ ను నిర్ణయించడమేమిటని అధికారులను,ప్రభుత్వాన్ని వీరాచారి ప్రశ్నించారు. 2017 కట్ ఆఫ్ తేదీ నాటికి 18ఏళ్లు నిండిన ఎవరికి కూడా ఆర్ ఙఆర్ ప్యాకేజీ నేటికీ చెల్లించకుండా,2026 వరకు 18 ఏళ్లు



నిండిన వేలమంది నిర్వాసితులకు కూడా పరిహారం ఇవ్వమని చెప్పి అధికారులు అన్యాయం చేస్తున్నారని,అవకతవకలకు పాల్పడుతున్నారని వీరాచారి విమర్శించారు. ఒకే ఊరిలో రెండు కాంటూర్ లా....ఇదేమి చోద్యం : జిల్లా జనరల్ సెక్రటరీ అనుగోజు శ్రీనివాస్ .మండల కేంద్రం,మేజర్ పంచాయతీ అయిన కుకునూరులోని సగం గ్రామపంచాయతీని 41. 75 కాంటూరు గానూ,మిగతా సగం గ్రామాన్ని 45.15 కాంటూరు గానూ నిర్ణయించి అధికారులు చోద్యం చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ అనుగోజు శ్రీనివాస్ విమర్శించారు. కుక్కునూరు పంచాయతీలో 2500 పైగా కుటుంబాలు నివసిస్తుండగా సర్వే నిమిత్తం పంచాయతీ లోని మొత్తం కుటుంబాలను ఏ,బి,సి,డి వర్గాలుగా విభజించారు. 2022లో గోదావరికి వరదలు వచ్చినప్పుడు పూర్తిగా ముంపుకు గురైన సీ బ్లాక్ కు గానీ,సగానికి పైగా మునిగినా బి బ్లాక్ కు గానీ ఆర్ఙఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా పూర్తిగా ముంపుకు గురికాని ఏ బ్లాక్ నిర్వాసితులకు మాత్రమే పరిహారం చెల్లించారని తెలిపారు.అప్పటి వైసీపీ ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోకుండా నిర్వాసితులకు అన్యాయం చేసిందని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వమైనా కాంటూర్ తో సంబంధం లేకుండా ముంపుకు గురవుతున్న గ్రామంలో నిర్వాసితులందరికీ ఆర్ ఙఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు కోమాళ్ల రాంబాబు, పోలవరం నియోజకవర్గ కిసాన్ సెల్ అధ్యక్షురాలు మేడవరపు రమాదేవి, పోలవరం నియోజకవర్గ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొత్తూరు చెన్నకేశవరావు, సత్యనారాయణ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి వైసీపీ పార్టీ ఆఫీసులో శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, ఫిబ్రవరి 27: రిపోర్టర్ : మునిరత్నం





వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫారం జాయింట్ సెక్రటరీగా నియమితులైన కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డికి శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకుగా పనిచేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, తిరుపతి--శ్రీకాళహస్తి పార్లమెంటు పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి, కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు సూర్య ప్రకాశ్ రెడ్డి తదితరులు కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, ఉత్తరాజీ శరవణ కుమార్, శ్రీవారి సురేష్, తీగల చిన్న, మాతయ్య, మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, పటాన్ ఫరీద్, శివ కుమార్ యాదవ్, చందర్ రాజు, పెరుమాళ్ చౌదరి, కామి వెంకటేశ్వర్లు, గఫూర్, దూదేకుల సంఘం అధ్యక్షుడు బాబు, జుమ్లేషా, గుణ, జీవీకే రెడ్డి, కుమార్, సునీత సింగ్, హిమబిందు, సుధాకర్ రెడ్డి, పురుషోత్తం గౌడ్, యోగ, జయ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మంజూరు చేయండి

**- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి మండల వైద్య సమస్యలు**
**- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



మండలంలో మెరుగైన వైద్యం కోసం వేలేరుపాడు, కుక్కునూరు మండలాలు కలిపి కుకునూరు కేంద్రంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని శుక్రవారం నాడు జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారికి ఆయన క్యాంప్ కార్యాలయంలో కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి గోపాలకృష్ణ ఎమ్మెల్యే చిర్రి తో మాట్లాడుతూ మండలంలో కనీస వైద్య పరీక్షలు లేవని, రోగులకు మౌలిక సదుపాయాలు కూడా లేవని, అలానే వైద్యులు కానీ, ఇతర వైద్య సిబ్బంది కానీ ఎవరు లేరు అని ఏదైనా అత్యవసరమైతే తెలంగాణ ప్రాంతమైన భద్రాచలానికి సుమారు 50 కిలోమీటర్ల మేర వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అలానే ఇటు జంగారెడ్డిగూడెం రావాలి అంటే 70 కిలోమీటర్లు ఉంది అని దీంతో రోగులు అవస్థలు పడుతున్నారని, మాకు రవాణా సౌకర్యం కూడా అంతంత మాత్రంగానే ఉందని, అందుకు అనుగుణంగా కుక్కునూరు లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ని కోరారు. దానికి అనుగుణంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పందిస్తూ మీ సమస్యల పట్ల అవగాహన ఉందని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ తో మాట్లాడి కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు చల్లా కోటేశ్వరరావు , వార్డు మెంబర్ గాడిద వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ నాయకులు తురసం నరసింహారావు పాల్గొన్నారు


# జనసేనలోకి 100 మంది మహిళల చేరిక

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రెడ్డి అప్పల నాయుడు**
**- ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన సిద్ధాంతం - ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు వెల్లడి.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

ఏలూరులో జనసేన పార్టీకి రోజు రోజుకు బలం పెరుగుతోందని శుక్రవారం స్థానిక 48 వ డివిజన్ నుండి సుశీల ఆధ్వర్యంలో భారీ చేరికల సందర్భంగా ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు అన్నారు.సుశీల ఆధ్వర్యంలో 100 మంది మహిళలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఏలూరులో జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై, పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిజాయితీని నమ్మి ఈరోజు 100 మందికి పైగా మహిళలు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీలో చేరడం ఒక గొప్ప పరిణామమని అన్నారు. చేరిన వారందరూ క్రియాశీలక వ్యక్తులు కావున రాబోయే రోజుల్లో మార్పుకు నాంది పలుకుతారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పని చేసి, పార్టీ జెండాను ఏలూరు నియోజకవర్గంలో గర్వంగా ఎగురవేయాలని కోరారు. మన పోరాటం కేవలం పదవుల కోసం కాదు, సామాన్యుడి గొంతుకను వినిపించడం కోసమని, పారదర్శకమైన పాలన అందించడం కోసమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రస్తుత రాజకీయాల్లో ప్రశ్నించే గొంతుక అవసరం ఎంతో ఉందని, సమస్యల పరిష్కారం కోసం, ప్రజా క్షేమం కోసం మనం నిరంతరం ప్రజల మధ్యే ఉండాలన్నారు.ఈరోజు పార్టీలోకి వచ్చిన 100 మంది కార్యకర్తలకు నేను హామీ ఇస్తున్నాను, మీ కష్టానికి తగిన గుర్తింపు ఖచ్చితంగా ఉంటుంది. మనం అందరం కలిసికట్టుగా అడుగులు వేస్తూ, గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేద్దాం. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందు వరుసలో ఉండి అండగా నిలబడటమే జనసేనాని ఆశయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు వీరంకి పండు, గౌరవ అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, సరిది






రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, బెజవాడ నాగభూషణం, బోండా రాము నాయుడు, పైడి లక్ష్మణరావు, జనసేన రవి, వాసా సాయి మరియు సాదక్ నాయకులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# రాఖీ పండక్కి భోగి

కథానాయకుడు శర్వానంద్.. దర్శకుడు సంపత్ నంది కలయికలో 'భోగి' పేరుతో ఓ పాన్ ఇండియా చిత్రం ముస్తాబవుతోంది. కేకే రాధామోహన్ నిర్మాత. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా రక్షా బంధన్ సందర్భంగా అగస్టు 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ బుధవారం ఫస్ట్‌లుక్‌ని పంచుకుంది. సాధారణంగా చాక్లెట్‌బాయ్‌లా ప్రేమకథల్లో ఒదిగిపోయే శర్వా.. ఈ సినిమాలో తను పోషిస్తోన్న గంగ పాత్ర కోసం ఓ కొత్త మేకోవర్‌ని చూపించారు. మాసిన జుట్టు.. డార్క్ స్కిన్.. గుబురు మీసాలతో చేతిలో కత్తి పట్టుకుని రగ్గడ్ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సిద్ధం చేసిన భారీ సెట్‌లో రెండు యాక్షన్ ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. 1960ల నాటి ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లో సాగే ఆసక్తికర కథతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా దీన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: కిశోర్ కుమార్ మన్నె.



# వృషకర్మ ప్రపంచంలోకి ఆ రోజే

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు నిర్మిస్తున్నాయి. మీనాక్షి చౌదరి కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేయనున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను నెట్టింట పంచుకున్నారు. ఈ గ్లింప్స్‌తో ఈ చిత్ర ప్రపంచాన్ని.. దీని కథను ప్రేక్షకులకు పరిచయం చేయనుంది చిత్రబృందం. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా అలరించనున్నారు. ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.



# ఆ లోటు తీరింది: రాజమౌళి

"బాహుబలి', 'ఈగ' లాంటి సినిమాలు చేస్తున్నప్పుడు మన దగ్గర మోషన్ క్యాప్చర్ సాంకేతికత అందుబాటులో ఉంటే బాగుండేదని అనుకునేవాణ్ని" అని దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి అన్నారు. ఇప్పుడా సాంకేతికత అన్నపూర్ణ స్టూడియోలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే 'వారణాసి' సినిమా కోసం అన్నపూర్ణలోని ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని వాడి కీలక సన్నివేశాలు తీశామని.. అవి అద్భుతంగా వచ్చాయని తెలియజేశారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఏ అండ్ ఎం మోషన్ క్యాప్చర్ ల్యాబ్‌ను ఆవిష్కరించారు. ఈ సాంకేతికతను అన్నపూర్ణ సంస్థ, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా అందుబాటులోకి తెచ్చాయి. ఈ సందర్భంగా దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ.. "భారతదేశంలో ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులు ఉన్నారు. కానీ, ఆ అధునాతన సౌకర్యాలు ఇక్కడ లేవు. కానీ, ఇప్పుడా లోటు ఏ అండ్ ఎంతో తీరిపోయింది. దీని ద్వారా ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ ఆలోచనాధోరణిని అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లొచ్చు. నేను ప్రపంచవ్యాప్తంగా చూసిన మోషన్ క్యాప్ ల్యాబ్‌లలో ఏ అండ్ ఎం అత్యంత కచ్చితమైనది. పని తీరు చాలా గొప్పది. 'వారణాసి'లోని కీలక సీన్స్ ఇక్కడే షూట్ చేశాం. ఫలితాలు అద్భుతంగా వచ్చాయి" అన్నారు."ఇప్పుడు భారత సినిమా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇదింకా ఎత్తుకు చేరాలి" అన్నారు అన్నపూర్ణ స్టూడియోస్ అధినేత, హీరో నాగార్జున. ఈ కార్యక్రమంలో శోభు యార్లగడ్డ, బ్రెట్ ఇనెసన్ తదితరులు పాల్గొన్నారు.



# 'బేబీ' ఫేమ్ వైష్ణవి చైతన్య కోలీవుడ్ ఎంట్రీ.. జీవీ ప్రకాష్ సరసన హీరోయిన్ ఛాన్స్

బేబీ' చిత్రంతో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్న నటి వైష్ణవి చైతన్య.. కోలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. సంగీత దర్శకుడిగానే కాక నటుడిగానూ బిజీగా ఉన్న జీవీ ప్రకాష్, ప్రస్తుతం వరుసగా వినూత్న చిత్రాల్లో నటిస్తున్నాడు. ఆయన హీరోగా విఘ్నేష్ కార్తిక్ దర్శకత్వంలో రూపొందుతున్న కొత్త సినిమాలో వైష్ణవి చైతన్యను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం.


గతంలో అజిత్ హీరోగా వచ్చిన 'వలిమై' చిత్రంలో చిన్న పాత్రలో మెరిసిన వైష్ణవి.. ఇప్పుడు జీవీ ప్రకాష్? సినిమాతో హీరోయిన్‌గా పూర్తి స్థాయిలో కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇక లవ్ మీ, జాక్ చిత్రాల్లో నటించిన వైష్ణవికి ఆశించిన స్థాయి విజయాలు రాలేదు. ప్రస్తుతం 'బేబి' కాంబినేషన్‌ను రిపీట్ చేస్తూ ఆనంద్ దేవరకొండకు జంటగా 'ఎపిక్' చిత్రంలో నటిస్తోంది. ఇందులో ఆమె కడలి అనే పాత్ర పోషిస్తోంది. '90స్' వెబ్ సిరీస్ ఫేమ్ ఆదిత్య హసన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తోంది.



# 'పెద్ది' క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన చిత్ర బృందం.. సెకండ్ సింగిల్ ఎప్పుడంటే?

'చికిరి చికిరి' అంటూ అటు యూత్‌ను, ఇటు సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేశారు రామ్ చరణ్ . పాటలో చరణ్ వేసిన హుక్ స్టెప్‌ను ఎంతమంది రీక్రియేట్ చేశారో లెక్కేలేదు. ఇప్పుడు అలాంటి మ్యాజిక్ మరోసారి చేయడానికి సిద్ధమవుతున్నారు. ఆయన కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'పెద్ది' జాన్వీ కపూర్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ సినిమా నుంచి మరో పాట యువతను ఆకట్టుకోవడానికి సిద్ధమైంది.'నీ అయ్య వడ్డీ... నీ బిడ్డ కడితే నువ్వేమి పొడిచావనే!! రై రై రారా రై రై రారా..' అంటూ సాగే పాటను మార్చి 2న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ రామ్ చరణ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఈ పాట మిమ్మల్ని మరింత ఉత్తేజితం చేస్తుంది" అని పేర్కొన్నారు. తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఈ మూవీ మార్చి 27న విడుదల కావాల్సి ఉంది. ఇంకా కొంత భాగం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండటంతో ఏప్రిల్ 30కి వాయిదా పడింది. మరోవైపు 'చికిరి చికిరి' పాట రికార్డులు కొనసాగుతూనే ఉన్నాయి. తెలుగు లిరికల్ వీడియో ఇప్పటికే 175 మిలియన్ల వ్యూస్ దాటేసింది.

# ఫ్యాన్స్‌కు ఫుల్ మాస్ ట్రీట్.. ఐదోసారి అదే దర్శకుడితో అజిత్ కుమార్



కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్, మాస్ డైరెక్టర్ శివ కాంబినేషన్ అనగానే వీరం, వేదాళం, వివేగం, విశ్వాసం వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు గుర్తొస్తాయి. ఇప్పుడు మరోసారి ఈ సక్సెస్‌ఫుల్ జోడీ బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. అజిత్ తన 65వ ప్రాజెక్ట్ కోసం మరోసారి శివకే మొగ్గు చూపినట్లు కోలీవుడ్ సమాచారం. ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన శివ, అజిత్‌తో తన తదుపరి చిత్రం గురించి స్పందించారు. అభిమానులు చాలా కాలంగా తమ కాంబినేషన్ కోసం ఎదురుచూస్తున్నారని, సరైన సమయంలో దీనిపై అధికారిక ప్రకటన వస్తుందని చెప్పారు. ఈసారి స్టోరీ విషయంలో ఓ కొత్త ప్రయోగాన్ని చేయబోతున్నామని శివ హింట్ ఇచ్చారు. సూర్య హీరోగా శివ తీసిన 'కంగువ' చిత్రం డిజాస్టర్ అయింది. ఈ నేపథ్యంలో అజిత్‌తో ఎలాంటి సినిమా చేయబోతున్నాడా అనే ఆసక్తి నెలకొంది.

# క్రేజీ మల్టీస్టారర్.. ప్రకటించిన అనిల్ రావిపూడి



చిరంజీవితో 'మన శంకరవరప్రసాద్ గారు' తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడి చేయబోయే సినిమాపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకూ చేయని సరికొత్త కథాంశంతో సినిమా ఉంటుందని ఇప్పటికే ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తన కొత్త సినిమా వివరాలను వెల్లడించారు. వెంకటేశ్ కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రల్లో తన తర్వాతి చిత్రాన్ని చేస్తున్నట్లు గురువారం అనిల్ ప్రకటించారు."మొదటి 'వంద కోట్ల బొమ్మ' కొట్టిన హీరో వెంకటేశ్ గారితో.. 'మొదటిసారి బొమ్మ' తీసే అవకాశం ఇచ్చిన హీరో నందమూరి కల్యాణ్‌రామ్ గారితో కలిసి 2027 మొదటి పండగకి మీ, ముందుకు వస్తున్నాం"

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.